క్లుప్తంగా

'స్థానిక' ఎన్నికలలో సత్తా చాటాలి



తాడ్వాయి(ఎల్లారెడ్డి): రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తాచాటాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నాయకులు, కార్యకర్తలు కలసి మెలిసి ఉండి ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. నాయకులు షౌకత్‌అలీ, రాజిరెడ్డి, రాజీవ్‌కుమార్, శివాజీ, అఖిల్‌రావు, సంజీవులు, రాజేశ్వర్‌రెడ్డి, రాంచంద్రం, సుధాకర్‌రావు, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ బడుల అభివృద్ధికి కృషి



తాడ్వాయి(ఎల్లారెడ్డి): ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలను అందిస్తానని శాస్త్రవేత్త పైడి ఎల్లారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో శనివారం నిర్వహించిన యోగా డే కార్యక్రమానికి హాజరై, మాట్లాడారు. జిల్లాలో రెండు వందల ఆలయాల అభివృద్ధికి, నీటిశుద్ధికేంద్రాల ఏర్పాటుకు సహకారాలు అందించానన్నారు. హెచ్‌ఎంలు కళ్యాణి, సంగారెడ్డి, యోగామాస్టర్ అజయ్, వీడీసీ చైర్మన్ రాజు, నర్సింలు, సంజీవులు, శ్యాంరావు, సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీతాయి చెరువును కాపాడాలి



గాంధారి(ఎల్లారెడ్డి): మండల పరిధిలోని సీతాయిపల్లి గ్రామ శివారులో గల సీతాయి చెరువును కొందరు రైతులు కబ్జాచేసి పంటలు సాగు చేస్తున్నారని, వెంటనే అధికారులు స్పందించి కబ్జా నుంచి చెరువును కాపాడాలని గ్రామస్తులు కోరారు. ఈమేరకు వారు శనివారం మండల రెవెన్యూ కార్యాలయంలో ఆర్‌ఐ ప్రదీప్ కుమార్‌కు వినతిపత్రం ఇచ్చారు. అధికారులు సర్వే చేసి చెరువుకు సంబంధించిన భూమికి హద్దులు వేయాలని కోరారు.

అభివృద్ధి పనులను కొనసాగించాలి



బిచ్కుంద(జుక్కల్): మండల కేంద్రంలో నిలిచిన అభివృద్ధి పనులను వెంటనే కొనసాగించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు శనివారం మున్సిపల్ కమిషనర్ ఖయ్యూంను కలిసి వినతిపత్రం ఇవ్వడానికి తరలివెళ్లగా, అధికారులెవరూ లేకపోవడంతో కమిషనర్ కుర్చీకి వనతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు విష్ణు మాట్లాడుతూ.. పట్టణంలో సెంట్రల్ లైటింగ్ రోడ్డు పనులు, మురికి కాలువల పనులు ముందుకు సాగడం లేదన్నారు. అసంపూర్తి పనులను ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సమస్యపై అధికారులు స్పందించకుంటే సోమవారం ధర్నా నిర్వహిస్తామన్నారు.

నర్సరీ పరిశీలన



ఎల్లారెడ్డిరూరల్: మండలంలోని సబ్దల్‌పూర్ గ్రామంలో గల నర్సరీని ఎంపీడీవో ప్రకాష్ శనివారం పరిశీలించారు. నర్సరీలో మొక్కలు బాగా పెరిగేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు.

త్వరలో బీఎల్‌వోలకు శిక్షణ



బాన్సువాడ: వచ్చే నెలలో బూత్ లెవల్ అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి అన్నారు. బాన్సువాడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో శనివారం నియోజకవర్గంలోని ఆయా మండలాల తహసీల్దార్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జూలైలో బూత్ లెవల్ అధికారుల శిక్షణ తరగతులు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఏఏ మండలంలో ఎన్ని బూత్‌లు ఉన్నాయో పూర్తి వివరాలు ఎప్పటికప్పుడు తెలపాలని అన్నారు.



దేవునిపల్లి పోలీస్ స్టేషన్‌లో యోగాసనాలు వేస్తున్న పోలీసులు



నిజాంసాగర్ ఉన్నత పాఠశాలలో యోగా చేస్తున్న విద్యార్థులు



దుర్కి జీపీ కార్యాలయం వద్ద..



పిప్పిరేగడి తండా అంగన్‌వాడీ కేంద్రంలో..



భిక్కనూరులో..



బీబీపేటలో..



ఎల్లారెడ్డి మోడల్‌స్కూల్‌లో..



మల్లయ్యపల్లిలో..



గాంధారి ప్రభుత్వ జూనియర్ కాలేజీలో..



నాగిరెడ్డిపేటలో..

ఘనంగా యోగా దినోత్సవం



బాన్సువాడలో యోగా చేస్తున్న సబ్‌కలెక్టర్ కిరణ్మయి

సాక్షి నెట్‌వర్క్: జిల్లావ్యాప్తంగా శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, స్వచ్ఛంద సంస్థల కార్యాలయాల ఆవరణలో వివిధ శాఖల అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు యోగాసనాలు వేశారు. సూర్యనమస్కారములు, వజ్రాసనం, పద్మాసనం, తాడాసనం, మకరాసనం, మయూరసానం, శవాసనం తదితర ఆసనాలు వేస్తూ, వాటి ప్రయోజనాలను యోగా గురువులు వివరించారు. అలాగే పలువురు వక్తలు మాట్లాడుతూ.. ప్రతి నిత్యం యోగా చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని తెలిపారు. శారీరక, మానసిన ఆరోగ్యానికి యోగా చాల ఉపయోగపడుతుందని అన్నారు. పలు గ్రామాల్లో బీజేపీ ఆధ్వర్యంలోనూ యోగా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల బీజేపీ నాయకులు, వీడీసీ ప్రతినిధులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



మద్నూర్ గురుకుల పాఠశాలలో యోగాసనాలు వేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



గోపాల్‌పేట హైస్కూల్‌లో..



రామారెడ్డిలో..



సదాశివనగర్ ఉన్నత పాఠశాలలో..



బోనాల్ ప్రాథమికోన్నత పాఠశాలలో..



వడ్డం జెడ్పీహెచ్‌ఎస్‌లో..



లింగంపేటలోని శిశుమందిర్ పాఠశాలలో..



మద్నూర్‌లో యోగా చేస్తున్న గ్రామస్తులు, విద్యార్థులు



తాడ్వాయి ప్రభుత్వ పాఠశాలలో..



రాజంపేటలో..



ఎల్లారెడ్డిపల్లి తండా ప్రాథమిక పాఠశాలలో..

పంచముఖి హనుమాన్ ఆలయ అభివృద్ధికి కృషి

కామారెడ్డి అర్బన్: పట్టణంలోని పంచముఖి హనుమాన్, ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. పట్టణంలో శనివారం ఆలయ ధర్మకర్తల కమిటీ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా చైర్మన్‌గా వైద్య కిషన్‌రావు, డైరెక్టర్లుగా గజవాడ శంకరయ్య, కొత్త భీంరాజ్, బొట్టు శ్రీనివాస్, రెడ్డి గంగామణిలు ప్రమాణస్వీకారం చేశారు. కార్యక్రమానికి షబ్బీర్‌అలీ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తన ఇల్లు ఆలయానికి సమీపంలో ఉండటంతో చిన్నతనంలో ఇక్కడే ఆడుకున్నానన్నారు. ఆలయ అభివృద్ధితోపాటు కాలనీ అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తానన్నారు. పేద బ్రాహ్మణులుంటే ఇందిరమ్మ కాలనీ ఏర్పాటు చేస్తానని షబ్బీర్ అలీ ప్రకటించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు అశోక్‌రెడ్డి, గూడెం శ్రీనివాస్‌రెడ్డి, తిర్మల్‌గౌడ్, కృష్ణహరి, కాళ్ల గణేష్, బ్రహ్మణ వికాస్ ప్రతినిధులు పాల్గొన్నారు.



ప్రమాణ స్వీకారం చేస్తున్న ఆలయ కమిటీ ప్రతినిధులు

మద్యానికి బానిస కాకూడదు



సదాశివనగర్ పీహెచ్‌సీలో అవగాహన కల్పిస్తున్న ఎస్సై రంజిత్‌కుమార్



కల్తీ కల్లు బాధితులకు వైద్య పరీక్షలు చేయిస్తున్న ఎస్సై వెంకట్రావు

సదాశివనగర్(ఎల్లారెడ్డి): మందు బాబులు మద్యానికి బానిస కాకూడదని ఎస్సై రంజిత్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం ఆయన మద్యం తాగడం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ప్రతీ రోజు మోతాదుకు మించి మద్యం తాగితే అనారోగ్యం పాలవుతారన్నారు. మాజీ ఉప సర్పంచ్ వంకాయల రవి, ఏఎంసీ డైరెక్టర్ ఆస సురేశ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కల్తీ కల్లుకు దూరంగా ఉండాలి

లింగంపేట(ఎల్లారెడ్డి): ప్రజలు కల్తీ కల్లుకు దూరంగా ఉండాలని ఎస్సై వెంకట్రావు సూచించారు. లింగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం ఆయన ప్రతీరోజు కల్లు తాగే అలవాటు ఉన్న పలువురికి వైద్య పరీక్షలు చేయించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ.. మత్తు పదార్థాలు తీసుకోవడం వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు వివరించారు. వైద్యురాలు రాంబాయి, పోలీసుల సిబ్బంది పెంటయ్య, జువ్వినాయక్, కాశాగౌడ్, మురళి, మదన్‌లాల్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు సకాలంలో పూర్తి చేయాలి



గాంధారి(ఎల్లారెడ్డి): ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఇంటి నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేసుకోవాలని ఎంపీడీవో రాజేశ్వర్ అన్నారు. మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను శనివారం ఆయన పరిశీలించారు. లబ్ధిదారులకు పలు సూచనలు చేశారు.

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): మండలంలోని మెల్లకుంటతండా, ధర్మారెడ్డిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను శనివారం ఎంపీడీవో ప్రభాకరచారి పరిశీలించారు. ఇళ్ల నిర్మాణాలను తొందరగా పూర్తి చేయాలని ఆయన లబ్ధిదారులకు సూచించారు.

ప్రజలకు సత్వర న్యాయం చేయడమే లక్ష్యం

సదాశివనగర్(ఎల్లారెడ్డి): ప్రజలకు సత్వర న్యాయం చేయడమే న్యాయ సేవా సంస్థ లక్ష్యమని సంస్థ ప్రతినిధులు అలీమొద్దిన్, షేక్ అబ్దుల్ లతీఫ్‌లు అన్నారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం కౌన్సెలింగ్ కేంద్రాన్ని ప్రారంభించారు. సంస్థ ప్రతినిధులు విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేటి చిత్రం



అసంపూర్తిగా ఆస్పత్రి భవన నిర్మాణం

రామారెడ్డి: బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో బస్తీ దవాఖానాల పేరుతో మండల కేంద్రాల్లో ఆస్పత్రి భవన నిర్మాణాలు చేపట్టింది. కానీ రామారెడ్డి మండల కేంద్రంలో చేపట్టిన బస్తీ దవాఖానా భవన నిర్మాణం అర్ధంతరంగా నిలిచిపోయాయి. అసంపూర్తి పనులను ప్రజాధనం వృథా అవడంతోపాటు ప్రజలకు వైద్య సేవలు అందకుండపోతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి భవన నిర్మాణం పూర్తి చేసి, ఆస్పత్రిని అందుబాటులోకి తీసుకురావాలి.

– నాగరాజు, రామారెడ్డి

మాకు ఫొటో పంపండి

మీ ప్రాంతంలో నెలకొన్న సమస్యను, ఫొటోను మాకు వాట్సాప్‌లో పంపించండి. ప్రచురించి అధికారుల దృష్టికి తీసుకెళ్తాము. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాము.

కామారెడ్డి : 94942 60200
ఎల్లారెడ్డి : 97053 46576 | బాన్సువాడ : 94402 11363 | జుక్కల్ : 97053 46578

బీబీపేట బాలికల బడి తరలింపు రద్దు

- గ్రంథాలయంలోనే కళాశాల కొనసాగింపు
- ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి చొరవతో సద్దుమణిగిన వివాదం



ప్రజలతో మాట్లాడుతున్న వెంకటరమణారెడ్డి

బీబీపేట: మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల తరలింపు, జూనియర్ కళాశాల భవనానికి శాశ్వత పరిష్కారం ఎట్టకేలకు లభించింది. మండల కేంద్రంలోని బాలికల పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు శనివారం రోడ్డుపై బైఠాయించి ధర్నాకు దిగారు. అప్పటికే మండలంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి ఆందోళన చేస్తున్న వారి వద్దకు చేరుకొని వారిని సముదాయించే ప్రయత్నం చేశారు. అంతేకాకుండా డీఈవో రాజు, ఇంటర్ నోడల్ అధికారి షేక్ సలాంను అక్కడకు పిలిపించుకొని వారితోపాటు విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు. ఖచ్చితంగా బాలికల పాఠశాలను ఎక్కడికి తరలించొద్దని, పాఠశాలను అలాగే కొనసాగించాలని పట్టుబట్టారు. జూనియర్ కళాశాలకు భవనం లేకపోవడంతో స్థానిక నాయకులతో సైతం మాట్లాడి పలు భవనాల గురించి మాట్లాడారు. గ్రంథాలయం భవనంలోకి కళాశాలను మార్చడానికి ఒప్పుకున్నారు. వెంటనే గ్రంథాయ చైర్మన్ చంద్రకాంత్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడారు. ఆయన ఇవ్వడానికి ఒప్పుకోవడంతో గ్రంథాలయంలో కళాశాలను కేటాయించారు. బాలికల పాఠశాలను యథావిధిగా కొనసాగించాలని తెలిపారు. దీంతో పదిహేను రోజులుగా చేస్తున్న ఆందోళనలకు ముగింపు పలికినట్లయిందని పలువురు అభిప్రాయపడ్డారు.

సంక్షిప్తం

బాధ్యతల స్వీకరణ



ఎల్లారెడ్డిరూరల్: ఎల్లారెడ్డి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్‌గా చరణ్‌తేజ శనివారం బాధ్యతలను స్వీకరించారు. ఎల్లారెడ్డి ఎఫ్ఆర్‌వోగా విధులను నిర్వర్తించిన ఓంకార్ నాయక్ సస్పెండ్ కావడంతో ఆయన స్థానంలో కామారెడ్డి జిల్లా అటవీశాఖ కార్యాలయం నుంచి వచ్చి బాధ్యతలను స్వీకరించారు.

టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి సన్మానం



కామారెడ్డి టౌన్: టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన గడ్డం చంద్రశేఖర్ రెడ్డిని శనివారం కామారెడ్డి నాయీబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. సంఘం అధ్యక్షుడు జొన్నల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు వేణు, నాయకులు దేవరాజ్, సుదర్శన్, రామస్వామి, కిషన్ ప్రసాద్ పాల్గొన్నారు.

సకాలంలో సర్టిఫికెట్లు జారీచేయాలి

బాన్సువాడ రూరల్: విద్యార్థులకు కులం, ఆదాయం ఇతర ధ్రువీకరణ పత్రాలు వీలైనంత త్వరగా జారీ చేయాలని సామాజిక కార్యకర్త అయ్యాల సంతోష్ కోరారు. బాన్సువాడ తహసీల్ కార్యాలయంలో సర్టిఫికెట్ల జారీలో జాప్యంపై శనివారం ఆయన సబ్ కలెక్టర్ కార్యలయంలో ఫిర్యాదు అందజేశారు.

మొక్కలు నాటిన యువకులు



లింగంపేట(ఎల్లారెడ్డి): ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా మండలంలోని ముంబోజిపేట తండా, కొండాపూర్ తండాలో శనివారం యువకులు మొక్కలు నాటారు. నరేష్ నాయక్, మంజ, అన్నాసేరావు, గన్యా, వేణు, ప్రేమ్‌సింగ్, పరుశురాం, దుర్గాదాస్, సోమ్లా, గణేష్, రాహుల్, ధరిసింగ్, వెంకట్రామ్ పాల్గొన్నారు.

నవోదయకు ఎంపిక

రాజంపేట: రాజంపేట మండలం శివాయిపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థి గెల్లు హర్షిత్ యాదవ్ జవహర్ నవోదయ పాఠశాలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం విక్రాంత్ శనివారం తెలిపారు. ఎంఈవో పూర్ణ చందర్‌రావ్, ఉపాధ్యాయులు విద్యార్థికి అభినందనలు తెలిపారు.

ఉత్తమ విద్యార్థులకు సన్మానం

కామారెడ్డి అర్బన్: పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన మండల విద్యార్థులు స్పందన, గణేష్‌లను శనివారం ప్రాఫిట్ షూ కంపెనీ తరపున సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఎంఈవో ఎల్లయ్య, హెచ్‌ఎంలు రమణరెడ్డి, సంజయ్‌కుమార్, నరేందర్, ప్రాఫిట్ షూ కంపెనీ ప్రతినిధులు అంబాజీ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

24న ఎల్లారెడ్డికి మంత్రి పొన్నం ప్రభాకర్ రాక

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డికి మంత్రి పొన్నం ప్రభాకర్ ఈనెల 24న రానున్నట్లు కాంగ్రెస్ నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్లారెడ్డిలో నూతనంగా నిర్మించిన ఆర్టీసీ బస్టాండ్‌ను మంత్రి ప్రారంభించనున్నట్లు వారు తెలిపారు.

కుట్టుమిషన్ల పంపిణీ

నిజాంసాగర్(జుక్కల్): మండలంలోని ఆరేడ్ గ్రామంలో శనివారం జల్ జీవన్, ఉమెన్ ఆర్గనైజేషన్ సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు శిక్షణ ఇస్తూ, మిషన్లను అందిస్తున్నామని సంస్థ సీఈవో రవికుమార్ అన్నారు. పలువురికి కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఐకేపీ ఏపీఎం రాంనారాయణగౌడ్, గ్రామ సంఘం అధ్యక్షురాలు కృష్ణవేణి, మండల ట్రైనర్ యశోధ, అంజమ్మ ఉన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత



దోమకొండ: మండల కేంద్రానికి చెందిన ఓ బాధిత కుటుంబానికి మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కును శనివారం ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అందజేశారు. మాజీ జెడ్పీటీసీ గల తిరుమలగౌడ్, అనంతరెడ్డి, శ్రీకాంత్, కదిరి గోపాల్ రెడ్డి, సీతారాం మధు తదితరులు ఉన్నారు.

నిజాంసాగర్ మండలంలో..

నిజాంసాగర్: మండల కేంద్రంలో శనివారం పలు బాధిత కుటుంబాలకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు అందజేశారు. నాయకులు హన్మండ్లు స్వామి, రమేశ్, హన్మండ్లు యాదవ్, దత్తు, విఠల్ పటేల్ ఉన్నారు.

పెద్దకొడప్‌గల్: మండల కేంద్రంతోపాటు కాటేపల్లి గ్రామంలో శనివారం పలు బాధిత కుటుంబాలకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు అందజేశారు. మండల అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, మోహన్, మల్లప్ప పటేల్, మొగుల గౌడ్, పండరి, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.